31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు : 8

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కేంద్రం బాధ్యత

- బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యుల్లో చేర్చాలి
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 13 :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కేంద్రం బాధ్యత అని, బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యుల్లో చేర్చాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బిసి ఐక్య వేదిక పిలుపు మేరకు చేపట్టిన బిసి బంద్ తెలంగాణ రాష్ట్రంలో విజయవంతమైందని, సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు బంద్ కు మద్దతు తెలిపారన్నారు. తెలంగాణ సమాజం కుల, మతాలకు అతీతంగా బందుకు మద్దతు.తెలిపాయని, రిజర్వేషన్ల అమలు బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. 2లో

## 'దండుపాళ్యం' పాలన ఎవరిదో అందరికీ తెలుసు

- అసహనం, నిరాశతోనే మా 'కేబినేట్'పై నిరాధారమైన ఆరోపణలు
- తమ అంతర్గత కుమ్ములాటలను కప్పిపుచ్చుకునేందుకే మాపై కట్టుకథలు
- గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 18 :** దండుపాళ్యం' పాలన అంటే ఎవరిదో అందరికీ, ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారులి. అందుకే గట్టిగా కర్రు కాల్చి వాత పెట్టారని ఎద్దేవా చేశారు. అధికారం లేదన్న అసహనం, నిరాశలో 'కేబినేట్'పై ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన ఆరోపణలను ఆయన శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మంత్రుల మధ్య కుమ్ములాటలు, కేబినేట్ సమావేశంలో వర్గాలుగా విడిపోయి గొడవలు పడ్డారంటూ కట్టుకథల్ని సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారంతా సినిమాల్లో 'రచయితలు' గా ప్రయత్నించాలని, మంచి భవిష్యత్తు ఉంటుందని హితవు పలికారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేబినేట్ సమష్టిగా రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో అహర్నిశలు శ్రమిస్తున్న మా మంత్రులకు ప్రత్యేకంగా వ్యక్తిగత అజెండా అంటూ ఏదీ లేదన్నారు. మాకు అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలే మా అందరి అజెండా అని తేల్చి చెప్పారు. మేం వేసే ప్రతి అడుగు రాష్ట్రాభివృద్ధి కోసమేనని, ఈ విషయంలో ఎలాంటి అపోహాలకు తావు లేదని స్పష్టం చేశారు. 'విలువ ఆధారిత వృద్ధే' లక్ష్యంగా మా ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తుందన్నారు. మేం పాలనను గాలికొదిలేస్తే గత 20 నెలల్లో రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేవా అని ప్రశ్నించారు. మంత్రులంతా వ్యక్తిగత పంచాయతీలు పెట్టుకుంటే "ఎలీ లిల్లీ" లాంటి అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. మాది మాటల ప్రభుత్వం కాదని... చేతల్లో చేసి చూపించే ప్రజా ప్రభుత్వమని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మీ అంతర్గత కుమ్ములాటలను కప్పిపుచ్చుకోవడానికి మాపై బురద 2లో

### బిసి రిజర్వేషన్ల పెంపుకు

## రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది



- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 18 :** బిసి రిజర్వేషన్ల పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల అమలుకు అసెంబ్లీలో రెండు రోజుల పాటు చర్చ అనంతరం అన్ని పార్టీలు ఆమోదం తెలిపాయన్నారు.గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ ఉందని, రాష్ట్ర ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు చర్యలు చేపట్టిందన్నారు.రాష్ట్రంలో కులగణనతో పాటు రాజకీయ, విద్య, సామాజిక, ఆర్థిక అంశాల పై గణన చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు.దేశంలోనే మొదటి సారి 1 లక్ష నుండి ఉపాధ్యాయులు, ఉద్యోగులతో 1కోటి 20 2లో

## వైద్యాధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

- పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 18 :** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి.. వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పీహెచ్ సీల వారీగా ప్రసవాలు,ఎన్ఆర్సీ రిపోర్ట్,ఆరోగ్య మహిళ,ఎన్ సీడీ రిపోర్ట్,డెంగీ కేసులు, శుక్రవారం సభ,టీబీ కేసులు, వ్యాక్సినేషన్,ఓపీ,ఐపీ కేసుల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి స్క్రీనింగ్ నిర్వహించారు.. హైపర్ టెన్షన్, డయాబెటిస్ కేసుల వివరాలు,ప్రైవేటు నుంచి ప్రభుత్వాసుపత్రులకు ఎంతమంది వచ్చారో తెలుసు కున్నారు.పూర్తిస్థాయిలో ఇమ్యునైజేషన్ పూర్తి కాకపోవడం,ప్రసవాల సంఖ్య తగ్గడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓపి,ఐపీ సేవలు పెంచితే ప్రసవాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ సాధారణ ప్రసవం జరిగేలా కౌన్సెలింగ్ చేయాలన్నారు.వారి రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు,సకాలంలో పూర్తి చేయాలన్నారు.ప్రతివారం ఆశాలు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి అన్ని వివరాల డేటా నమోదు చేయించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు.నిక్షయ్ పోర్టల్ లో టీవీ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేయిస్తే ప్రభుత్వ సాయం అందుతుందని పేర్కొన్నారు. నోటీస్ బోర్డు ఏర్పాటు 2లో

## పెన్షనర్ల బకాయిలు ఇప్పించేందుకు కృషి చేస్తా

- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 18 :** పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు ఇప్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. రేవా జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సభ్యులు జగిత్యాలలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.పెన్షనర్ల సమస్యలు, ఇబ్బందులు తెలుసని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పాటుపడుతానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. 2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల,ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని రేవా జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఐల్నేని నరేందర్ రావు,ప్రధాన కార్యదర్శి ఎన్నం రాంరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఐల్నేని నరేందర్ రావు, ఎన్నం రాంరెడ్డిలు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్,లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్,గ్రాట్యూటీ అందలేదన్నారు.ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని,గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు.ఈ విషయమై ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవిన పెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పెన్షన్ బకాయిలు రాక ఇప్పటివరకు రాష్ట్రంలో 16మంది పెన్షనర్లు చనిపోయారని, చాలామంది అనారోగ్యంతో హాస్పిటల్లో డబ్బులు కట్టలేని దీనావస్థలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంగా 2లో

## బంద్ విజయవంతం చేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 18 :** బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం తలపెట్టిన బంద్ విజయవంతం చేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు అని కమాన్ పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతి పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్‌పార్టీతో పాటు బీసీలు తలపెట్టిన ఈ బందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.ముఖ్యంగా కమాన్‌పూర్ పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఇతర పార్టీల నాయకులు వాడవాడలా తిరుగుతూ బందులో పాల్గొన్నారు.బీసీల హక్కు 42శాతం ఇవ్వాలని మారుతి డిమాండ్ చేశారు.

## డిసిసి అధ్యక్షుని ఎన్నిక అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత జరుగుతుంది

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 18 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి ఎన్నికపై జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఏఐసిసి అబ్జర్వర్ కర్ణాటక రాష్ట్ర హంగళ్ నియోజకవర్గ శాసనసభ్యులు మానే శ్రీనివాస్, ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మరియు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, అత్రం సుగుణ, మ్యాడమ్ బాలకృష్ణ, గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షుడి ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధుల అభిప్రాయం తీసుకున్న తర్వాతే ఎంపిక ఉంటుందన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కేంద్రం బాధ్యత

**మొదటి పేజీ తరువాయి...** కేంద్ర ప్రభుత్వం రాజకీయ కోణంలో చూడవద్దని, రిజర్వేషన్ అమలుకు చొరవ తీసుకొని 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల పొందడం బిసిలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటే ఇండియా కూటమి అండగా నిలుస్తుందన్నారు.

## వైద్యాధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**చేయాలి.ప్రతి పీహెచ్సీలో జరిగిన ప్రసవాలు,వైద్యం పొందిన రోగుల సంఖ్యతో నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.ఆరేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు రాయవద్దని వైద్య అధికారులకు సూచించారు. అంతకుముందు మాతామరణాలపై సమీక్ష నిర్వహించగా మెడికల్ ఆఫీసర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు తప్పనిసరిగా ఎంసీపీ కార్డుపై, కేసు షీట్ పై సంతకాలు చేసి కేసు వివరాలు రాయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకట రమణ,పీఓ సనా,పీహెచ్ సీ వైద్యాధికారులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం...

**మొదటి పేజీ తరువాయి...**లక్షల ఇండ్ల లో సర్వే చేపట్టి సమాచారం సేకరణ చేశారన్నారు.తమళనాడు తరహాలో షెడ్యుల్ 9లో చేర్చి బిసి రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు.ఈసమావేశంలో నాయకులు గిరి నాగభూషణం,బాల ముకుందం,ఆడువాల లక్ష్మణ్,గోలి శ్రీనివాస్,రవీందర్ రావు,కోల శ్రీనివాస్,నక్కల రవీందర్ రెడ్డి,అంజన్న, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, తొలిప్రేమ శ్రీనివాస్, మల్లన్న, బోనగిరి నారాయణ, గోడిసెల గంగాధర్, మహేశ్వర్ రావు, అంబర్తి రాజ్ కుమార్, ఎంఏ ఆరిఫ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'దండుపాళ్యం' పాలన ఎవరిదో అందరికీ తెలుసు


**మొదటి పేజీ తరువాయి...** చల్లడం ఇకనైనా మానుకోవాలని సూచించారు.మీ అహంకారపూరిత వ్యవహారశైలి,పాలనా వైఫల్యాల చరిత్రను దాచుకునేందుకు ఇలాంటి నిరాధారమైన ఆరోపణలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు.విజ్ఞులైన తెలంగాణ ప్రజలు మీ కుతంత్రాలను నమ్మంని గుర్తు చేశారు.రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభి వృద్ధికి సహకరించాలని లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**6 నెలల్లోనే రూ.12,864 కోట్ల ఎఫ్ డీఐలు....**

'పారిశ్రామికాభివృద్ధి విషయం లోనూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్ డీఐ) ఆకర్షణలో తెలంగాణ ముందంజలో ఉంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలల్లోనే రాష్ట్రానికి రూ.12,864 కోట్ల ఎఫ్ డీఐలు వచ్చాయి.2023-24లో ఇదే కాలంతో పోలిస్తే33 శాతం ఎక్కువ కావడం గమనార్హం. దేశంలోనే టాప్-3 అర్బన్ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.'2023-24లో పరిశ్రమల జీవీఏ రూ. 2.46 లక్షల కోట్లు. అది 2024-25లో 12.6 శాతం పెరిగి రూ.2.77 లక్షల కోట్లకు చేరుకుంది. వృద్ధి రేటు 8.68 శాతం. గతేడాదితో పోలిస్తే 2.1శాతం అధికంగా నమోదయ్యింది.జాతీయ సగటు వృద్ధిరేటు 6.2శాతం మాత్రమే' అని పేర్కొన్నారు.ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ప్రతిపక్షాలకు సూచించారు.

# రేపు ఘనంగా శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ధనలక్ష్మి పూజలు

**-కార్తీకదీపాలతో కళకళలాడనున్న ఆలయాలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 18 :** మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ చతుర్ధశి ఈనెల 20 సోమవారం దీపావళి పర్వదినం రోజున ధనలక్ష్మి పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ తెలిపారు.మానవత్వం నుండి దివ్యత్వానికి చేరుకోవడమే ఆధ్యాత్మికమని ఇది మానవ హృదయాన్ని వికసింపజేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఉదయం అభిషేకం అనంతరం 9:30 గంటలకు ధనలక్ష్మి పూజలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో దీపావళి పండుగ పర్వదినమును పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు.దీపావళి పండుగ రోజున విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు.ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రశాంత్ కోరారు. అలాగే పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో,శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయాల్లో,శివాలయాల్లో,శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో దీపాలంకరణ కార్యక్రమాలు భక్తులు చేపట్టనున్నారు.

## పోస్టుమాన్ సిబ్బందికి జాగృతి పత్రిక ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 18 :** జాగృతి తెలుగు జాతీయవాద వార పత్రిక ఆధ్వర్యంలో శనివారం రోజున కరీంనగర్ ప్రధాన తపాల కార్యాలయంలో పోస్టుమాన్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జాగృతి పత్రిక బాధ్యులు, కార్యక్రమానిర్వాకులు మాట్లాడుతూ దేశ సేవలో ప్రతి వృత్తి ఒక సాధనమని, పోస్టుమాన్ సేవలు సమాజానికి అతి సమీపంగా ఉండే సేవలని తెలిపారు.జాగృతి పత్రికను సకాలంలో చందాదారులకు చేరవేయడంలో పోస్టుమాన్‌లు చూపిస్తున్న కర్తవ్య నిబద్ధత, సమయపాలన ప్రశంసనీయమన్నారు.గత రెండేళ్లుగా జాగృతి పత్రిక ఆధ్వర్యంలో తపాల సిబ్బందికి సేవా గౌరవం కొనసాగుతోందనీ,వివిధ సందర్భాల్లో పోస్టుమాన్‌లకు రెయిన్‌కోట్లు, వాటర్ బాటిల్స్, గొడుగులు, టవల్స్ వంటి అవసరమైన వస్తువులు అందజేసి, వారి సేవలకు గౌరవం తెలుపుతున్నామని చెప్పారు. గత 77 సంవత్సరాల నుండి నిర్విరామంగా కొనసాగుతున్న జాగృతి పత్రిక ద్వారా అసలైన సమాచారాన్ని సమాజానికి అందించడంలో పోస్ట్ మెన్‌ల భాగస్వామ్యం ఎప్పటికీ ఉండాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పోస్ట్మాస్టర్ తిరుపతి, విభాగ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళీధర్,జిల్లా ప్రచార ప్రముఖ్ శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్, బట్టు వెంకటేష్, భూమ్ రావు, ఓరుగంటి విష్ణు, బాబురావు , పోస్ట్ మెన్ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకా కేంద్రం ఆకస్మికంగా తనిఖీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 18 :** వైద్య జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి రాజన్న సిరిసిల్ల డాక్టర్ రజిత గారు సిరిసిల్ల పట్టణలోని సుందరయ్య నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వ్యాధి నిరోధక టీకా కేంద్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా ఆమే వైద్య అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమే మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారంగా ఇవ్వాలని అన్నారు. తల్లిదండ్రులు విధిగా పిల్లలకు టీకాలు ఇప్పించాలని కోరారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు మరియు రికార్డులు పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు.

## పెన్షనర్ల బకాయిలు ఇప్పించేందుకు కృషి చేస్తా

**మొదటి పేజీ తరువాయి...** చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడబోమని హెచ్చరిం చారు.బకాయిలు రాక పిల్లలకు పెళ్లిళ్లు చేయలేక,ఇల్లు కట్టుకోలేక,అనారోగ్యం తో బాధపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి మామిడాల లక్ష్మీనారాయణ,రేవా నాయకులు జున్న దుబ్బయ్య, పైడిపల్లి సత్యనారాయణ రావు,మోర గోవర్ధన్, మదన్మోహన్రావు, దొడ్డ సత్యనారాయణ,బుర్ర గంగాధర్, ఎర్రోజుల చంద్రమౌళి, చంద్రయ్య, వివేక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై దృష్టి సారించిన జువ్వాడి నర్సింగరావు

**-కోరుట్ల ప్రజల సమస్యలపై చర్చ**
**-పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ హామీ**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 18 :** కోరుట్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జువ్వాడి నర్సింగరావు శనివారం రోజున పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్‌లో కాంగ్రెస్ మండల నాయకులు,కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు, రహదారుల దుస్థితి, పెండింగ్ సబ్సిడీ బిల్లులు, గృహ నిర్మాణ పథకాల జాప్యం వంటి అంశాలపై నాయకులు చర్చించారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం**

జువ్వాడి నర్సింగరావుమాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఏ రాజకీయ భయమూ లేకుండా నేరుగా నాకు తెలియజేయాలి. వాటి పరిష్కారానికి నేను అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాను. ప్రజల సమస్యలే నాకు ముఖ్యమైనవి. నేను ఎప్పటికప్పుడు మీ పక్కనే ఉంటాను అని హామీ ఇచ్చారు. ఆయన తెలిపారు. పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా అందడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని త్వరగా పరిష్కరించేందుకు జిల్లా స్థాయి అధికారులతో చర్చిస్తాను అన్నారు.

**ప్రజల సంక్షేమం పట్ల కాంగ్రెస్ కట్టుబాటు**

నర్సింగరావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకిత భావంతో పనిచేస్తోంది. ఇంద్రమ్మ ఇల్లు,రైతు రుణమాఫీ,మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలు ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా ఉన్నాయి అన్నారు. ఈ పథకాలను ప్రతి అర్హుడూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల మధ్యకు చేరి సమస్యలను తెలుసుకోవడం,వాటి పరిష్కారం కోసం కృషి చేయడం తమ పార్టీ విధానం అని జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజామిత్ర చర్యలు గ్రామస్థాయిలో ప్రతిఫలించేలా ప్రతి కార్యకర్త ప్రజలతో సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, మాజీ కౌన్సిలర్ అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం,నజిబోద్దిన్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ వద్ద తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు మాట్లాడడం లేదు?

**-ఇక్కడ సై అంటారు అక్కడ నై అంటారు**
**-బీసీ బంధులో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 18 :** కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల పట్టణంలో బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు నిర్వహించిన బీసీ బంద్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని నిరసన వ్యక్తం చేసిన కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జువ్వాడి నర్సింగరావు. బంద్ సందర్భంగా బైక్‌పై తిరిగి పరిస్థితులను స్వయంగా పరిశీలించిన ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లులు రెండు చట్ట సభల్లో ఆమోదం పొంది గవర్నర్ వద్దకు వెళ్లినప్పటికీ,ఇంకా ఆమోదం పొందక పోవడం దురదృష్టకరమని తెలిపారు. దీంతో సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. అలాగే,"రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, వారు రిజర్వేషన్ల అంశంపై ప్రధాని మోడీ వద్ద ఎందుకు మాట్లాడలేక పోతున్నారు?" అని ప్రశ్నించారు. "ఇక్కడ బీజేపీ ఎంపీలు సై అంటారు,ఢిల్లీలోకి వెళ్ళాక నై అంటున్నారు"అని విమర్శించారు. బీసీ బిడ్డల నోటి వద్దకు వచ్చిన బుక్కను ఎవరు తీసివేయొద్దని హితవు పలికారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వక పోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బీసీ బిల్లుకు మద్దతుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల డిపిఆర్వోగా నరేష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 18 :** జగిత్యాల జిల్లా డిపిఆర్డీగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నరేష్ నియమితులయ్యారు. జగిత్యా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కలెక్టరేట్లో గల జిల్లా సమాచార, పౌరసంబంధాల కార్యాలయంలో శనివారం పల్లికొండ నరేష్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శివాని, కవిత, కొండయ్య, పర్శురాం గౌడ్ తదితరులు అభినందించారు. డిపిఆర్డీగా నరేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, కార్యదర్శి రవీందర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు,జాతీయ కౌన్సిల్ సభ్యులు జైపాల్,రేణికుంట శ్రీనివాస్, ఆముద లింగారెడ్డి,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు కొంకటి మహేంద్రనాథ్, ఆనంతుల కాంతారవు, చింత రోజా, బోరగాళ్ల లావణ్య, వీర్ల కిషన్ రావు, జవ్వాజి శంకర్, రాగం రమేష్, నక్క సతీష్, రాజలింగం,దూడ చిరంజీవి, తదితరులు అభినందనలు తెలిపారు.

# బీసీ జేఏసి బంద్ ఆందోళన ప్రదర్శనలు



**చురకలు విలేకరి,జగిత్యాల, అక్టోబర్ 18 :** బీసీ జేఏసీ బంద్ సందర్భంగా జగిత్యాల పట్టణం లో బీసీ సంఘాల నాయకులు స్థానిక సంస్థ ల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఆసులు కోరుతూ వివిధ ఆందోళన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణములో బైక్ ర్యాలీ,ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీ బీసీ జెఏసి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు నేటి బంద్ పునాది కావాలన్నారు. బీసీ జేఏసీ నాయకులు అన్ని రాజకీయ పార్టీల వారు, ఎమ్మార్పీఎస్ తదితర సంఘాల వారు పాల్గొని బంద్ ను విజయవంతం చేసినందుకు ఉద్యను అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో బీసి జేఏసి నాయకులు హరి అశోక్ కుమార్, నూనాల కిషన్, బ్రహ్మాండభేరి నరేష్, ఆడువాల లక్ష్మణ, గంగాదర్, శ్రీకూరి శ్రీహరి,గంగము బలజ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (18) :** స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ కొరకు శనివారం తెలంగాణ రాష్ట్ర బిసి సంఘ నాయకుల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బంద్ ప్రకటించిన నేపథ్యంలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాఠశాలలు,కళాశాలలు ప్రైవేట్ వాణిజ్య దుకాణ వ్యాపార సముదాయాలను బందుకు సహకరించాలని కోరగా వారందరూ స్వచ్ఛందంగా బంద్ చేసుకున్నరు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు,వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు పోనకంటి వెంకట్,తిమ్మని రాములు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్,కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ క్యాతం తిరుపతిరెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్,దేశెట్టి జీవన్,కనక జగన్,శంకర్ రెడ్డి,దొంతల శివకుమార్, వాల్గోట్ నరేష్,తరి రామానుజం తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్,18 :** కోరుట్ల పట్టణంలోని సాయిరాం దేవాలయంలో శనివారం కోరుట్ల పట్టణ వికలాంగుల ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్ పంపిణీ చేసుకొని సంబరాలు జరుపు కున్నారు. అలాగే ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు, సదుల మనోజ్ కుమార్, ఎం జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపల్లి లక్ష్మణ్, మంగ సాయి నిఖిల్, ఎం.డి. ఫారూఖ్ భాయ్, గట్ల సాయి ప్రసాద్,, ఎం.డి. ఇంతియాజ్, మాజీ కౌన్సిలర్ పేర్ల సత్యం, రాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవికి అడ్లూరి కృష్ణ దరఖాస్తు



**చురకలు,విలేఖరి, వెల్గటూర్,అక్టోబర్ 18 :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అడ్లూరి కృష్ణ శనివారం జిల్లా కేంద్రంలోని ఏ బి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఏఐసిసి పరిశీలకు లు మాజీ ఎంపీ డా.జై కుమార్, పిసిసి పరిశీలకులు ఫక్రుద్దీన్ రాయ్,ఎంఏ బాసిత్ ల సమక్షం లో దరఖాస్తును సమర్పించారు. ఈయన పెగడపల్లి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా, కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ జైంట్ సెక్రటరీగా కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా,ధర్మపురి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండుసార్లు, జగిత్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా, ప్రస్తుతం కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా పనిచేస్తున్నారు. అడ్వకేట్ వృత్తిలో కొనసాగుతున్న కృష్ణ తనకు జిల్లా అధ్యక్ష పదవి కట్టబెడితే కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి పార్టీ అభ్యున్నతికి పాటుపడ తానని స్పష్టం చేశారు.

# బీసీ జేఏసీ తెలంగాణ బంద్‌కు కోరుట్లలో వామపక్షాల మద్దతు

**-42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్**




**చురకలు ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 18 :** బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్ పిలుపుకు కోరుట్లలో వామపక్ష పార్టీలు మద్దతు తెలిపాయి. శనివారం పట్టణంలో వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా కార్యక్రమాలు జరిగాయి.నేతలు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఇందుకు పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదించాల్సిందిగా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరిగిన సకుటుంబ సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు.అలాగే రాష్ట్రంలో ఉన్న 8 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు బీసీలకు మద్దతుగా ఆ బిల్లును ఆమోదించేందుకు సహకరించాలని వామపక్ష నేతలు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ కుల సంఘాల నేతలతో కలిసి ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రిజర్వేషన్ అంశంపై చర్చించాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికలు జరగాలని విద్యా-ఉద్యోగ అవకాశాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేయాలని బీసీ వర్గాల వాదనను బలంగా వినిపించాలని నేతలు సూచించారు.బంద్ సందర్భంగా కోరుట్ల పట్టణంలో ర్యాలీలు నిర్వహించి ప్రధాన వీధుల గుండా నినాదాలు చేస్తూ దుకాణాలు బస్సులు మూసివేశారు. పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు.రవాణా వ్యాపార హోటల్ విద్యాసంస్థలు బంద్‌లో భాగంగా మూసివేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు ప్రధాన కార్యదర్శిఎం.డి. ముక్రం,అన్నం రాధా,రామిళ్ల రాంబాబు, మొహమ్మద్ అలీ, చాంద్ పాషా, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నేత కాసి, చింత భూమేశ్వర్, గంగాధర్, సీపీఐఎం నేత కొంచెం శంకర్, ఎల్లా పోషన్న, గోపాల్,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా జ్వరంతో యువతి మృతి

**-ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఘటన,విషాదం**
**-శోక సంద్రంలో యువతి బంధువులు,కుటుంబ సభ్యులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (18) :** మలేరియా జరం రావటం తో యువతి మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన బాస ప్రవళిక (28) గత 8 రోజుల క్రితం తీవ్ర తలనొప్పితో బాధపడుతుండగా మృతురాలి భర్త బాస సాగర్ మెట్ పల్లి పట్టణనికి చికిత్స నిమిత్తం ప్రవళికను తీసుకెళ్లాడు. పరిస్థితిని గమనించిన వైద్యులు వైద్య పరీక్షలు చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాలని సూచించగా అంబులెన్స్ లో వెళ్తున్న క్రమంలో ఆర్మూర్ శివారులో జ్వరం పరిస్థితి పెరిగి పిట్స్ వచ్చాయి. సికింద్రాబాద్‌లోని యశోదలో గత ఐదు రోజులుగా చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించి మెదడు చేరిన మలేరియా జ్వరం కారణంగా మెదడు వాపు వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. గత ఐదు రోజులుగా ప్రవళిక కోమాలో ఉంది.శుక్రవారం రాత్రి ప్రవళిక మృతి చెందినట్లు నిర్ధారించారు.శనివారం



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రవళిక అంత్యక్రియలు ఏర్పాటు చేయగా శోకసముద్రంలో బంధువుల కుటుంబీ కులు మునిగారు.మృతురాలికి చూసినవారు కన్నిట పర్వతమయ్యారు. మృతురాలి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇంచార్జి జువాడి నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి జయన్ సునీత,డాక్టర్ జెయన్ వెంకట్ లు,పొలపాటిల నాయకులు పరామర్శించారు.

# గోశాల నిర్మాణానికి భూమి పూజ



**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్,18 :** కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన వెంకటేశ్వర స్వామి దేవాలయ గోమాతల కొరకు శనివారం ఆలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణానికి ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నర్సింహాచారి ప్రత్యేక పూజలు చేపట్టగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గో సంరక్షణ అనేది చాలా ముఖ్యమని గోవులను సంరక్షించడమే కాకుండా గోపూజ చేస్తే ముక్కోటి దేవతల పూజ చేసినట్లేనని తెలిపారు ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని
# పరిశీలించిన జిల్లా కలెక్టర్




**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18 :** ఇబ్రహీంపట్నం మండలంలో వ్యవసాయ మార్కెట్లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మొక్కజొన్న రైతుల కొనుగోళ్లలో సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ధరల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తేమ శాతం 14 శాతం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "అరుణోదయ వైభవం-2025" ఘనంగా స్వాగత వేడుకలు






**చురకలు ప్రతినిధి, కోరుట్ల,అక్టోబర్ 18 :** శనివారం కోరుట్ల పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగత వేడుకలను అరుణోదయ వైభవం-2025" పేరుతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాస్మా అధ్యక్షులు ఎం.ఏ. భరీ మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వడం ప్రతి విద్యార్థి కర్తవ్యం అని అన్నారు. విద్యార్థులు టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని ప్రస్తుత సమాజంలో పోటీ తత్వం పెంచుకుని ఉద్యోగాలు సాధించాలని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ సూచించారు.ఈ వేడుకలో ట్రాస్మా అధ్యక్షులు, కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎం.ఏ. భరీ, లిటిల్ జీనియస్ కరస్పాండెంట్ మరియు ట్రాస్మా జనరల్ సెక్రటరీ బండి మహదేవ్, మాస్ట్రో విద్యా సంస్థల చైర్మన్ ఆకుల రాజేష్, శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, డైరెక్టర్లు కోడెల రాజేంద్ర ప్రసాద్, కొత్త రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ఎమ్మెల్యే సంజయ్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల,అక్టోబర్ 18 :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ 49వ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్కార్ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,మండల ఉపాధ్యక్షులు వనతడుపుల అంజయ్య,ముఖ్య కార్యకర్తలు గోపాల్, రాజ్‌కుమార్, రాకేష్, అజయ్,ఆనంద్,అన్వర్ బాయ్,వినోద్,బండి నరేష్ గౌడ్,అనంత స్వామి, కళ్యాణ్, అచ్చా చంద్రశేఖర్, భూమేష్, పేర్ల సత్యం, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వనతడుపుల అంజయ్య మాట్లాడుతూ మళ్లీ అధికారంలోకి టిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది.ఆ ప్రభుత్వంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అత్యున్నతమైన స్థానం పొందుతారు.అప్పటివరకు పార్టీ పోరాటం ప్రజల సమస్యల పరిష్కారంపైనే కొనసాగుతుంది.ముఖ్యంగా బీసీల రిజర్వేషన్లు తగ్గించిన కాంగ్రెస్ పార్టీ పాలనలో గ్రామాల పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు మేము ముందుంటాము" అని తెలిపారు.

# భూవివాదంలో ఇరు కుటుంబాల దాడి

**-ఇద్దరికి తీవ్ర గాయాలు... చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 18 :** మెట్‌పల్లి మండలంలోని వెంపేట్ గ్రామంలో భూవివాదం విషయంలో ఇరు కుటుంబాల మధ్య దాడి జరుగగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంపేట్ గ్రామానికి చెందిన పందిరి గంగాధర్,విద్యాసాగర్ లక్ష్మి అదే గ్రామానికి చెందిన దేశవేణి చిన్న గంగారాం, రామకృష్ణ,మ హేష్ ఇరు కుటుంబాల మధ్య భూమి విషయంలో గొడవ జరిగి దాడి చేసుకోగా పందిరి గంగాధర్, విద్యాసాగర్ తండ్రి కొడుకుల ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయాల పాలైన ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకొని వివరాలు సేకరించి ఇరు కుటుంబాలపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మాధ్యేయం

**- సాధించే వరకు పోరాటం ఆగదు**
**- కమాన్‌పూర్ మండలంలో బందు విజయవంతం**
**- స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న వ్యాపార వాణిజ్య సంస్థలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, అక్టోబర్ 18 :** జనాభాలో నీవెంతో.. మా వాటా అంత ఉండాలనే సంకల్పంతో హక్కుల సాధనకై బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ ఆచరణలో అమలయ్యే వరకు ఈ పోరాటం ఆగదని..బీసీ రిజర్వేషన్ల సాధన మాధ్యమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ అన్నారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్‌తో...బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ..శనివారం కమాన్‌పూర్ మండలంలో ఈ బంద్ కార్యక్రమం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బిజెపి మండల పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బంధు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో.. పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారిపై కమాన్ పూర్ అడ్డరోడ్డు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ధర్నా- రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జై బీసీ.. జై జై బీసీ.. జనాభాలో మేమెంతో.. మా వాటా అంతే.. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించేది లేదంటూ పెద్ద ఎత్తున నినాదాలు హోరెత్తించారు.అలాగే మండల కేంద్రం కమాన్ పూర్ తో పాటు మండలంలోని జూలపల్లి, గుండారం, సిద్ధిపల్లెలతో పాటు వివిధ గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించినారు.ఈ సందర్భంగా విలేకరులతో నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామంటూ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఎంతైనా ఉందన్నారు.బీసీలను రాజకీయ పరంగా ఓటు బ్యాంకుగా మలుచు కోవడం కోసమే అధికారంలోకి రావడం కోసమే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామంటూ హామీ ఇచ్చి.. అమలు చేస్తున్నట్లు కపటనాటకలాడు తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలిని బీసీ ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఎన్నికలవేళ 420 హామీలను ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయకుండా రెండు సంవత్స రాల కాలం గడుస్తున్న దాటవేత ధోరణితో కాలం గడుపుతుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని..తెలంగాణ ఉద్యమ తరహాలో రానున్న కాలంలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు అడ్డు తగిలేవారు ఎంతటి వారైనా సహించేది లేదని ఇకనైనా వారు తమ పద్ధతిని మార్చుకోవాలని లేని యెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, మంథని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బిజెపి మండల అధ్యక్షులు సతీష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రన్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ బిజెపి మండల అధ్యక్షులు జంగపల్లి అజయ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్, గుండారం మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలు దాసరి సాయికుమార్, సిద్ది పల్లె మాజీ ఉపసర్పంచ్ జాబు సతీష్, బీఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి, పల్లె నారాయణ యాదవ్, పెండ్లి నారాయణ, సుధాకర్,కొయ్యడ రవి,బోయిని బాలకృష్ణ,ఎలబోయిన రామ్మూర్తి, నడిగట్టు సంపత్, పొట్ల సతీష్, కమ్మ గోని భాస్కర్, మానుక ఓదెలు, మిట్ట సందీప్,బిజెపి నాయకులు బర్ల సదయ్య,కొమ్ము శ్రీనివాస్,మోరే ప్రశాంత్,పెద్దపల్లి శ్యాంసుందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 18 :** కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా బీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాకా కాలేల్కర్ కమిషన్ ని అడ్డుకున్నది కాంగ్రెస్ అని విమర్శించారు. కాన్షీరామ్ పోరాటం వలనే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాయని తెలిపారు. రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో బందుకు మద్దతు ఇవ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. లోపభూయిష్టమైన జీవో నెం.9 తెచ్చి బీసీలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, బీసీ రిజర్వేషన్ల అంశంను 9వ షెడ్యూల్ లో చేర్చే అధికారం ఉన్న బీజేపీ ఎందుకు చేర్చడం లేదని నిలదీశారు. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంను 9 వ షెడ్యూల్ లో చేర్పించాలని డిమాండ్ చేశారు. చేర్చడం చేతకాక పోతే నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి జింక ఉదయ్, నియోజకవర్గ అధ్యక్షులు జనగామ లింగయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జనగామ మల్లేష్ , సీనియర్ నాయకులు సలిగంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

**-మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ , అక్టోబర్ 18 :** గ్రామ ప్రజల సమస్యల ను సమయానుసారం పరిష్కరించడం తమ ధ్యేయమని ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామ రజకవాడలో ప్రజలు ఎదుర్కొం టున్న త్రాగునీటి సమస్యను స్వయంగా పరిష్కరించారు.ఆ ప్రాంతంలోని పబ్లిక్ బోర్ స్టార్టర్ పూర్తిగా కాలిపోవడంతో పాటు బోర్ ట్యాప్స్ కూడా విరిగి పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తమ దృష్టికి తీసుకురాగానే, వెంటనే స్పందించి కొత్త స్టాటర్ కొనివ్వడం,బోర్ ట్యాప్స్ కొత్తవి తెప్పించి అమర్చేలా చర్యలు తీసుకు న్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలు ఎదురై న వెంటనే స్పందించి పరిష్కరించడమే తమ లక్ష్యమని లావణ్య నాగరాజు పేర్కొన్నారు.ప్రజల అండతో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులు మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 18 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త బంద్ పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. శనివారం పెద్దపల్లిలో జరిగిన బంద్ లో ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కొమురయ్య యాదవ్, గుర్రాల వీరేశం, జిల్లా జనరల్ సెక్రెటరీ కందుల అశోక్ పటేల్, జిల్లా సలహాదారుడు మంద భాస్కర్ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి మండల అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ రాపోలు హనుమంతరావు, కాపులపల్లి, గోపయ్యపల్లి గ్రామ అధ్యక్షులు పెండెం అంజి, నేరెళ్ల లక్ష్మణ్, తాడవేన రవి, బుర్రగడ్డ అనిల్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో బందు పర్యవేక్షించారు. బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టి నినాదాలు చేశారు.

## జిపి కార్యదర్శుల మండల నూతన అధ్యక్షుడిగా అంజయ్య



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 18 :** వీణవంక మండల పంచాయతీ కార్యదర్శుల సంఘ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కె.అంజయ్యను ఎన్నుకున్నారు.(వల్బాపూర్) ప్రధాన కార్యదర్శిగా బి.రవి, (ఇప్పలపల్లి) గౌరవ అధ్యక్షులు కిషన్, ఉపాధ్యక్షులుగా హరీశ్,యశోద,సంయుక్త కార్యదర్శిలుగా ఐలోని,సుష్మా,కోశాధికారిగా కృష్ణ, ఈ.సి.మెంబర్లుగా సందీప్,స్వప్న, రజిత, రాజు, శరత్,నరేష్‌లను ఎన్నుకున్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 18 :** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శనివారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 164 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 69 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 14 మంది ఉద్యోగులు హాజరై, 11 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, టి.మల్లిక, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి మనోజ్ కుమార్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు సాధించుకునే వరకు బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు

## -ఎల్లారెడ్డిపేట మండలంలో బీసీ బంద్ విజయవంతం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 18 :** తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు మండలంలో ఎల్లారెడ్డిపేట మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నెల18వ తేదీన శనివారం చేపట్టిన బంధు విజయవంతమైంది. హెూటల్లు వర్తక వ్యాపార సంస్థలు, పాన్ షాపులు,ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు పాఠశాలలు బంద్ పాటించాయి.బీసీ జేఏసీ నాయకులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని అంబేద్కర్ నగర్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషన్ దాస్ పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బెల్ కొట్టి విద్యార్థులకు బంధ్ పిలుపు నిచ్చారు.అనంతరం బైకులపై బీసీలకు 42%రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేస్తూ రాచర్ల బొప్పాపూర్,రాచర్ల గొల్లపెల్లి మీదుగా ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ వరకు బైక్ర్యాలీ తీశారు.బిసి బంద్లో బీసీ జేఏసీ మండల కన్వీనర్ బండారి బాల్రెడ్డి,సెస్ డైరెక్టర్ వరస కృష్ణ హరి,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ,షేక్ సాహెబ్ ,దోమ్మాట్టి నర్సయ్య, షేక్గౌస్,నంది కిషన్లు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుకునేంతవరకు బీసీ జేఏసీ తరఫున పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు.బంద్కు సహకరించిన హెూటళ్ళ యజమానులకు,వర్తక వ్యాపార సంస్థల యజమానులకు పాన్ షాపు యజమానులకు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల పాఠశాలల యజమానులకు ,మహజన్ సోషలిస్టు పార్టీ నాయకుల కు దళిత సంఘాల నాయకులకు ప్రజా సంఘాల నాయకులకు ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓసి నాయకులకు అన్ని కుల సంఘాలకు వారు కృతజ్ఞతలు తెలి పారు.రిజర్వేషన్లు సాధించుకునే వరకు బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారుబంద్లో కంచర్లరాజు,చొక్కి కైలాసం, శ్రీశైలం, సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి,పందిళ్ళ లింగంగౌడ్ కొండాపూర్ శ్రీనివాస్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి,నంది కిషన్, చెన్ని బాబు,మండల రజక సంఘం అధ్యక్షులు కంచర్ల నర్సింలు బిజెపి మండల అధ్యక్షులు రేపాక రామ చంద్రారెడ్డి, మానుక కుమార్ యాదవ్ , సల్ల సత్యం రెడ్డి ముద్దుల బుగ్గారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ లు మెండే శ్రీనివాస్ యాదవ్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి శెట్టిపల్లి బాలయ్య,గంట బుచ్చ గౌడు,చెట్కూరి బాలయ్య, పొన్నాల తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచులు గొల్లపల్లి మల్లేశం,ముక్క శంకర్,కదిరే శ్రీనివాస్ గౌడ్, చెరుకు ఎల్లయ్య యాదవ్, ఉప్పుల రవీందర్, గుడ్ల శ్రీనివాస్,పద్మా రెడ్డి,పందిళ్ల శ్రీనివాస్గౌడ్,పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ లక్ష్మణ్,దేవరాజ్,పూసవేర్ల లక్ష్మణ్ సాయి ప్రేమ్ బిఆర్ఎస్ పార్టీ నాయ కులు మీసం రాజ్యం,తడక దేవరాజు బాధ రమేష్,జర్నలిస్టులు చెట్కూరి తిరుపతి గౌడ్,పెంటమ్ శ్రీనివాస్, శ్యామంతుల అనిల్ పాల్గొని బంద్ను విజయవంతం చేశారు.

# సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కలగవచ్చు

## -జిల్లా వైద్యాధికారిని వాణిశ్రీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా)అక్టోబర్ 18 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు యందు ఈ రోజు సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్)పై అవగాహన కార్యక్రమం శ్రీమతి సునీత కుంచాల, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, పెద్దపల్లి సహకారంతో జిల్లా కోర్టు సిబ్బందికి, అడ్వకేట్ ల కొరకు నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా. మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,రామగుండం పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు.అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడు తూ,"జీవన శైలిలో మార్పులు తెచ్చు కోవాలి.నిత్యం వ్యాయామం చేయాలి, తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసు కోవాలి, ఉప్పు వాడకాన్ని తగ్గించాలి, అధిక బరువు నియంత్రణలో పెట్టు కోవాలి అని సూచించారు." ఎవరికైనా గుండె ఆకస్మికంగా ఆగితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలి, నాడి పనిచేయడం లేదు అని గమనించి న వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు. ఈ పరిజ్ఞానం అందరూ నేర్చుకోవడం ద్వారా గుండె ఆగిన వారి గుండెను పునర్ పని చేసేలా చేసే ఒక ప్రక్రియ అని అన్నారు.జిల్లా జడ్జి శ్రీమతి కె.సునీత, గారు మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, అడ్వకేట్ లు ఈ ప్రక్రియ యందు అవగాహన పెంపొందించు కోవాలి అని అన్నారు. ఈ కాలంలో జీవన శైలి మార్పుల వల్ల గుండె స్ట్రోక్ చాలా మందికి వస్తుంది. ఎవరికైనా గుండె ఆగిన సందర్భం లో సరియైన సమయంలో స్పందించి సి పి ఆర్ చేసి ప్రాణాలను రక్షించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, సెక్రటరీ శ్రీమతి కె.స్వప్న రాణి , ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. బి. కిరణ్ కుమార్, డా. మమత, న్యాయవాదులు మరియు జిల్లా న్యాయ స్థాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సాక్షిపై కక్ష సాధింపు తగదు

## -ఏపీ ప్రభుత్వ దమనకాండ పై జర్నలిస్టుల ఆగ్రహం
## -టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో కరీంనగర్ తెలంగాణచౌక్లో నిరసన



**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 18 :** సాక్షి మీడియాపై ఏపీ ప్రభుత్వ కక్ష సాధింపు తగదని, దాడుల ను తిప్పికొట్టే సమయం వచ్చిందని జర్నలిస్టులు స్పష్టం చేశారు. సాక్షి దినపత్రికపై ఏపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రతీ పాత్రికేయుడు ధైర్యంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణచౌక్లో టీయూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు.సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డిపై ఏపీ ప్రభు త్వం చూపిస్తున్న దమనకాండను తీవ్రంగా ఖండిస్తూ పాత్రికేయులు నినాదాలతో హెూరెత్తించారు. అనం తరం ఐజేయూ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, సాక్షి బ్యూరో ఇంచార్జి బి.అనిల్కుమార్ మాట్లాడుతూ.. నకిలీ మద్యం, అవినీతి, ప్రజాసమస్యలపై వాస్తవాలను వెలుగులోకి తెస్తూ సాక్షి దినపత్రిక ప్రతిరోజూ ప్రజాస్వామ్య బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు. ఇలాంటి ధైర్య వంతమైన జర్నలిజాన్ని అణచి వేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కుట్రపూర్వకంగా కేసులు నమోదు చేస్తోందని మండిపడ్డారు. ఇది కేవలం ఒక పత్రికపై కాదని, మీడియా స్వేచ్ఛపై దాడి అని అన్నారు.సాక్షిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయా లని,ఏపీ ప్రభుత్వం ఒత్తిడికిలోనై పనిచేస్తున్న పోలీసుల తీరును వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాల కోసం జర్నలిస్టులు నిజాలను వెలుగులోకి తెచ్చే క్రమంలో కేసులు పెట్టడం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు.ఈ కార్య క్రమంలో టియూడబ్ల్యూజె ఉపాధ్యక్షులు ఏలేటి శైలేందర్రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి పోలు సంపత్,జిల్లా కార్యవర్గ సభ్యులు డి రాజశేఖర్ సాక్షిటివి కరస్పాండెంట్ రమణ,సతీష్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు విజేందర్రెడ్డి, సతీష్,కెమెరామెన్లు,కవికుమార్, వినయ్, సుదీర్,సుమంత్,నర్సింగ్,రాదాకృష్ణ, కిరణ్, సాక్షి మీడియా బృందం మంద శ్రీనివాస్, ఆది వెంకటరమణ రావు, సిలివేరి మహేందర్, కొత్త సత్యం, పసుపులేటి శ్రీనివాస్, వివిద మండలాల రిపోర్టర్లు శ్రీనివాస్, మారుతి, బాలయ్య, లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు, వివిధ దినపత్రికల రిపోర్టర్లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్కు చిత్తశుద్ధి ఉంది

## -డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 18 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బీసీ బంద్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన డిసిసి ప్రధాన కార్యదర్శి & కేశోరం కాంట్రాక్టు యూనియన్ మాజీ అధ్యక్షులు సూర సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని కుల సంఘాల నాయకులు ప్రజలు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాల్గొన్నారని తెలిపారు.బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు కుల సర్వే చేశాం.జీవో ఇచ్చాం.బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం.ప్రభుత్వ పరంగా 42శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికల నిర్ణయం తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్

## -ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న మిగిలిన అర్హులకు కూడా ఇండ్లు మంజూరు చేస్తాం
## -సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 18 :** దుర్శేడ్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నదని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మోసం మాటల గారడి తప్ప వేరే ఏమీ లేదని విమర్శించారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని మిగిలిపోయిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,మండల్ ప్రెసిడెంట్ కంరెడ్డి రాంరెడ్డి,గాజుల అంజయ్య,మీసాల సాయిలు, బుర్ర హరీష్ గౌడ్, పాలకుర్తి లక్ష్మన్గౌడ్,కాశిపాక మురళి కృష్ణ,గాజుల శివ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ఫోన్ బాధితునికి అందించిన పోలీసులు




**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 18 :** వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాయనవేణి సాగర్ ఇటీవల సెల్ ఫోన్ పోగొట్టుకొన్నాడు. వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మొబైల్ ఫోన్ను వీణవంక పోలీసులు సీఈ ఐఆర్ టెక్నాలజీ తో కానిస్టేబుల్ రఘుపతి స్వాధీనం చేసుకోగా శనివారం బాధితునికి ఎస్సై ఆవుల తిరుపతి అప్పగించారు. బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గండు సంజీవ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ అక్టోబర్ 18 :** జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల వ్యవసా య మార్కెట్ చైర్మన్



గండు సంజీవ్ శుక్రవారం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రి చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆవేదన చెందారు.శనివారం జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని ప్రకటించారు. అ నంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గండు సంజీవ్ అంతిమ యాత్రలో పాల్గొని తన పాడేను మోసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# "దీపావళి" విశిష్టత...మూడురోజుల పాటు పండగ


**-మహాలక్ష్మి పూజలకు సర్వం సిద్ధం**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (18) :** దీపావళి..చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ.ఇంట్లోని ప్రతికూల శక్తులను తొలగించి..నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగ. హిందువుల తో పాటు జైనులు, బౌద్ధులు, సిక్కులు, ఇతర మతస్తులు ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పర్వదినమే దీపావళి ఆశ్వయుజ బహుళ అమవాస్య రోజు ఈ పండుగను జరుపుకోనున్నారు.ఈ ఏడాది 2025 అక్టోబర్ 18 నుంచి23 వరకు జరుపుకోనున్నారు.అయితే.. అక్టోబర్ 19 నరక చతుర్దశి,సోమవారం అక్టోబర్ 20 దిపావళి పండగ(లక్ష్మీపూజ) జరుపుకోనున్నారు.

**దీపావళి విశిష్టతల గురించి తెలుసుకుందాం...**

**దీపాలను వెలిగించి....**

రామాయణంలోనూ దీపావళి ప్రస్తావన ఉంది.పురాణ కథనం ప్రకారం..భూదేవి,వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు..శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు.వరగర్వంతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టిపీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి మొర ఆలకించిన శ్రీమహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింపజేశాడు.నరకాసుర సంహారంతో అందరూ అనందంగా పండుగ చేసుకున్నారు.చతుర్దశి నాడు నరకుడి మరణించగా,ఆ తర్వాత రోజు దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. దీపావళి అంటే దీపాల వరుస అన్ని అర్థం.కొన్ని ప్రాంతాల్లో దీపావళిని ఐదు రోజుల పండుగగా జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ త్రయోదశితో ప్రారంభమైన దీపావళి వేడుకలు.. కార్తీక శుద్ధ విదియ 'భగనీహస్త



భోజనం"తో ముగుస్తుంది.ఆశ్వయుజ బహుళ త్రయోదశినే ధన త్రయోదశిగా జరుపుకుంటారు.ఇంటిని శుభ్రం చేసి, పాత సామాన్లను శుభ్రం చేస్తారు. కొత్తగా కొనుగోలు చేసిన వెండి, బంగారు ఆభరణాలు ఈ రోజున పూజలో పెడితే ధనలక్ష్మి అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుందని విశ్వసిస్తారు.అందుకే ధనలక్ష్మీ, కుబేరులను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు.బంగారం,వెండి కాకుండా ధన త్రయోదశి రోజు ఏ వస్తువు కొనుగోలు చేసి శుభం జరుగుతుందంటారు. అమృతం కోసం దేవతలు క్షీరసాగరాన్ని మధించినప్పుడు ధన త్రయోదశి రోజునే లక్ష్మీ దేవి ఉద్భవించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి.అందుకే ఈ రోజున తనను పూజించిన వారికి లక్ష్మీదేవి అనుగ్రహిస్తుంది.ఏ వస్తువు ఇంటికి తెచ్చినా అది అమృతభాండం అవుతుందని చాలా మంది నమ్ముతారు.

**ధన్వంతరి జయంతి...**

ఆరోగ్యానికి, ఔషధాలకి అధిపతి అయిన ధన్వంతరి జయంతి కూడా ఈ రోజే.ఆరోగ్యమే మహాభాగ్యం..అలాంటి మహాభాగ్యానికి అవసరమైన ఔషధకర్త ధన్వంతరి.ఆయన కూడా క్షీరసాగర మథనంలో లక్ష్మీ దేవి,కామధేనువు, కల్పవృక్షం,ఐరావతం లాంటి దివ్య శక్తులతోపాటు ధన్వంతరి ఆవిర్భవించాడు.ఒక చేతిలో అమృత భాండం, మరొక చేతిలో ఆయుర్వేద గ్రంథంతో పాల సముద్రం నుంచి తరలివచ్చాడు. అందుకే ఆరోగ్యం కోసం, అనారోగ్యాల నుంచి శీఘ్ర ఉపశమనం కలగడానికి ఈ రోజు ధన్వంతరిని కూడా పూజిస్తారు.ధన్వంతరి కూడా శ్రీమన్నారాయణుని అంశ అని.. ఆయనను పూజిస్తే లక్ష్మీదేవి సంతోషించి అనుగ్రహిస్తుందని అంటారు.ఆయుర్వేద వైద్యులు



చికిత్స ప్రారంభించేటప్పుడు ధన్వంతరిని స్మరించుకుంటారు.ధన త్రయోదశి ఆరోగ్యాన్ని,మహాభాగ్యాన్ని ఇస్తుంది.

**దీపావళి అమావాస్య..**

ఆశ్వయుజ అమావాస్య రోజునే దీపావళి పండగ.ఈ సమయంలో ఇంటిని శుభ్రం చేసి,రకరకాల పిండి వంటలు తయారు చేస్తారు.సంధ్యా సమయంలో గోగు కర్రలకు గుడ్డ పీలికలతో కాగడాలు కట్టి, వెలిగించి, గుమ్మాల్లో నేల మీద కొడుతూ...'దిబ్బి దిబ్బి దీపావళి,మళ్ళీ వచ్చే నాగులచవితి, పుట్ట మీద జొన్నకర్ర, పుటుక్కు దెబ్బ! అని పాడతారు.గోగు కర్రల్ని ఎవరూ తొక్కని చోటవేసి,వెనక్కి తిరిగి చూడకుండా కాళ్లు కడుక్కుని లోపలికి వెళ్లి శుభానికి మిఠాయి తింటారు. ఇలా చేస్తే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని నమ్మకం.తర్వాత ఇంటిని దీపాలతో అలంకరిస్తారు.మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె వాడటం మంచిది. లక్ష్మీదేవికి ఇష్టమైన నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే అమ్మ అనుగ్రహం లభిస్తుంది. గుమ్మం,తులసి దగ్గర మాత్రం తప్పనిసరిగా మట్టి ప్రమిదలో నువ్వుల నూనె లేదా ఆవు నేతితో దీపాలు వెలిగించాలి.ప్రదోష సమయంలోనే లక్ష్మి దేవి పూజ చేస్తారు.ధనలక్ష్మి పూజ ఈ రోజు చేస్తే ధన ధాన్యాలు, అష్టైశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి.దీపావళి రోజున లక్ష్మీపూజతో తమ వ్యాపారం వృద్ధి చెందుతుందని వ్యాపారులు నమ్ముతారు. కొత్త బంగారు,వెండి ఆభరణాలు పూజలో పెడితే శుభప్రదం.

**భగిని హస్త భోజనం....**

ఈ రోజును యమ ద్వితీయ, భాయిదూజ్‌గా జరుపుకుంటారు. సోదరులు తన సోదరి చేతి భోజనం తింటే మృత్యు భయాలు తొలగిపోతాయి.సూర్యభగవానుడి కుమారుడు యముడు,అతడి సోదరి యమున. యమి తన సోదరుణ్ని ఎంతగానో అభిమానించేది.నిత్యమూ తన మిత్రులతో గడుపుతూ ఎన్నిసార్లు కోరినా ఏదో ఒక పనితో క్షణం తీరికలేక సోదరికి ఇంటికి యుముడు వెళ్లలేకపోయాడు. ఈ పరిస్థితిలో యమున కార్తీక శుక్ల విదియనాడు తప్పకుండా రమ్మని ఆహ్వానిస్తూ వాగ్దానం తీసుకుంటుంది. దీనికి యముడు నన్నెవరూ ఇంటికి పిలవరు.. అయినా నా తోబుట్టువైన ఆడపడుచు స్వయంగా, సాదరంగా ఆహ్వానించింది... కనుక వెళ్లితీరాలి అని నిర్ణయించుకుని వెళ్లాడు. అలా వచ్చిన సోదరుణ్ని చూసి సంతోషించి, అతనికి అభ్యంగన స్నానం చేయించి, తిలకం దిద్ది, స్వయంగా వండిన పదార్థాలను ప్రేమతో కొసరి కొసరి వడ్డించింది. సోదరి ఆతిథ్యానికి సంతోషించిన యముడు ఆమెను వరం కోరుకోమన్నాడు.ఏటా ఆ విధంగానే వచ్చి తన ఇంట విందు స్వీకరించమని కోరింది యమున.సోదరీ, సోదరుల మధ్య అప్యాయతకు ఈ పర్వదినం ఆదర్శంగా నిలుస్తోంది.

**బలి పాద్యమి....**

దీపావళి మర్నాడు బలిపాద్యమి. చతుర్దశి నాడు విష్ణుమూర్తి వామనుడి రూపంలో పాతాళానికి అణిచేసిన బలిచక్రవర్తి మళ్లీ భూమ్మీదకి తిరిగి వచ్చిన రోజు ఇదేనని చెబుతారు. బలికి పూజలు చేస్తారు. మహారాష్ట్ర వాసులు ఈ రోజును నవ దివస్‌గా భావిస్తారు. గుజరాతీయులకు ఇది ఉగాది. నందగోపాలుడు గోవర్ధన గిరినెత్తి రేపల్లె వాసులను కాపాడిన రోజూ ఇదే.

**భక్తిశ్రద్ధలతో దీపావళి పండుగ**

**నారంభట్ల హరిప్రసాద్ శర్మ**

**వేదార్చకులు**

హిందూ సాంప్రదాయపద్ధంగా దీపావళి పండుగను ఐదు రోజులపాటు ఎంతో భక్తి సిద్దలతో జరుపుకోవడం అనాదిగా వస్తుంది.భోగి దీపావళి మహాలక్ష్మి పూజలు ఎంతో నిష్టతో చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు.ఐదు రోజులపాటు ఇళ్లల్లో దేవాలయ మండపాల్లో దీపాల కాంతులు వెలిగించి సౌభాగ్యలక్ష్మిని ఆహ్వానిస్తారు.

## ముద్దు రామకృష్ణయ్యకు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 18 :** జగిత్యాల పట్టణంలోని వర్తక సంఘంలో ముద్దు రామకృష్ణయ్య జయంతి వేడుకలను ఆయన శిష్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దు రామకృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏడు దశాబ్దాల క్రితం, జగిత్యాలలో ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పారని, ఆనాడు గురువులు అందించిన విజ్ఞానంతో ఉన్నత స్థాయికి చేరుకున్నామన్నారు. ముద్దు రామకృష్ణయ్య సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ శివశంకర్, సూర్య శివ శంకర్, సత్తయ్య, చంద్రమౌళి, ఆనందం, గంగరాజం, రవీందర్, గంగాధర్, మిసాక్ అహ్మద్, నీలకంఠం, అంజయ్య, నాగేందర్, రాధాకిషన్, శ్రీహరి, ప్రభాకర్, రాజం, కమలాకర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముళ్ళపొదలకే పరిమితమైన ఉపాధి హామీ మొక్కలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 18 :** వర్షాకాలంలో నాటవలసిన వివిధ రకాల మొక్కలు ముళ్ళ పొదలకే పరిమితమయ్యాయని గ్రామస్తులు ఆరోపించారు. వర్షాకాలంలో గ్రామంలో నాటవలసిన మొక్కలను తీసుకువచ్చి ఉపాధి హామీ సిబ్బంది నాటకుండా వేరే ప్రాంతంలో పడవేశారని గ్రామస్తులు ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్కు ఫోటోలు పంపగా జిల్లా కలెక్టర్ స్పందించి ఉపాధి హామీ ఏపీ డి మరియు ఎంపీడీవో ఎంపీవో లకు విచారణకు ఆదేశించారు. కాగా రికార్డులకే పరిమితమయ్యాయి అని అవి ఫీల్డ్ లేవని గ్రామస్తులు తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన ఉపాధి హామీ సిబ్బందిపై వెంటనే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంది

**-డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 18 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బీసీ బంద్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన డిసిసి ప్రధాన కార్యదర్శి & కేశోరం కాంట్రాక్టు యూనియన్ మాజీ అధ్యక్షులు సూర సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని కుల సంఘాల నాయకులు ప్రజలు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాల్గొన్నారని తెలిపారు.బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు కుల సర్వే చేశాం.జీవో ఇచ్చాం.బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం.ప్రభుత్వ పరంగా 42 శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం.సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికల నిర్ణయం తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బిజెపి వైఖరి స్పష్టం చేయాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**
**-బంద్ సందర్భంగా రాస్తారోకో నిర్వహించి, బిజెపి,బిఆర్ఎస్‌కు చెందిన బీసీ నేతల హెూటళ్ళు ముసివేయించిన సిపిఐ నేతలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 18 :** 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వైఖరి స్పష్టం చేయకపోవడం దుర్మార్గమని,ఆ పార్టీని బీసీలు నమ్మవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. శనివారం బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సందర్భంగా కరీంనగర్‌లో సిపిఐ పార్టీ తెల్లవారుజామున బస్టాండ్ వద్ద బీసీ సంఘాలతో కలిసి బంద్‌లో పాల్గొన్నదని,ఈ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగిందని,బీసీ సామాజిక వర్గానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ నాయకుల హెూటళ్ళు బంద్ పాటించక పోవడంతో వాటిని మూసివేయించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి అటు అసెంబ్లీలో ఇటు బయట ప్రకటించి దాన్ని అమలు చేసే దిశగా అసెంబ్లీలో అందరి ఆమోదం తెలిపితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందని, రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కాలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యుల్ లో చేర్చాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బూర్జువా రాజకీయ పార్టీలు వారి వారి అవసరాలకు,ఓట్ల కోసం,సీట్ల కోసం మాత్రమే బీసీలను వాడుకుంటూ వదిలేస్తున్నారని, దేశ ప్రధాని నేను బీసీ బిడ్డనని, చాయ్ వాలానని గొప్పలు చెప్పడం తప్ప బీసీ జనాభాకు ఒరగబెట్టింది ఏమీలేదని, బిజెపి విధానాలను దేశ ప్రజలు మరీ ముఖ్యంగా బీసీలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బీసీలకు అన్యాయం చేసే వారికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని శ్రీనివాస్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కటికరెడ్డి బుచన్న యాదవ్ ,బామండ్ల పెల్లి యుగేందర్,బీర్ల పద్మ, మచ్చ రమేష్, రామారపు వెంకటేష్,నాయకులు చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్ కుమార్,కేశబోయిన రాము,మాడిశెట్టి అరవింద్ కనకం సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజం-మనందరిదీ బాధ్యత

**-గంజాయి,డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు, విద్యార్థులు భాగస్వామ్యం కావాలి**
**-తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 18 :** వీర్నపల్లి మండలం గర్జనపల్లి సీతారం నాయక్ తండాలో శ్రీ ధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మతుపదార్థాల వలన కలుగు అనర్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. ఈసందర్భంగా ఎస్పీ మహేశ్ బి, గితే మాట్లాడుతూ...."గంజాయి రహిత సమాజం - మనందరిదీ బాధ్యత" అని పేర్కొన్నారు.డ్రగ్స్,గంజాయిని నిర్మూలించడంలో ప్రతి పౌరుడూ బాధ్యత గలవారిగా వ్యవహరించి, ఈమత్తు పదార్థాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు,యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పక్కా ప్రణాళికతో చదువుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.డ్రగ్స్‌ను వినియోగిం చడం వల్ల సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని,అవసరమైతే సమయాను కూలంగా మార్గనిర్దేశనం చేయాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతినడంతో పాటు, ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని చెప్పారు.అలాగే డ్రగ్స్ వినియోగం శారీరక నష్టాలకే పరిమితం కాకుండా మానసిక సమస్యలు, సామాజిక రుగ్మతలను కూడా పెంచుతుందని వివరించారు.విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన పెంచుకొని వాటికి దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాముల వ్వాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. గర్జనపల్లి గ్రామానికి చెందిన సీఐడీ ఎస్పీ రాంరెడ్డి భూక్య గారు శ్రీధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ స్థాపించి సామాజిక సేవకార్యక్రమలు చేయడం అభినందనియమని ఎస్పీ గారు తెలిపారు.ఎస్పీ గారి వెంట సీఐడీ ఎస్పీ రాంరెడ్డి, శ్రీధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ సభ్యులు, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# 59వ డివిజన్లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన గులాం అహ్మద్ హుస్సేన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 18 :** ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసి ఆదేశాల మేరకు,కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి యాసర్ అర్ఫాత్ సూచనల మేరకు నగరంలోని ముకరంపుర ఏరియాలో 59వ డివిజన్లో ఎంఐఎం పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ అంజద్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ కార్యాలయాన్ని, శనివారం ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రారంభించారు. వివిధ రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ప్రజలకు అందించడానికి, మిగతా సమస్యలను పరిష్కరించడం కోసం, డివిజన్ ప్రజల సౌలభ్యం కోసం ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంఐఎం పార్టీ నగరంలో సుమారు 40 డివిజన్లలో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 25 స్థానాల్లో పోటీ చేస్తామని కనీసం 20 స్థానాల్లో గెలిచి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగరవేస్తామన్నారు. నగరంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే ముస్లిం డివిజన్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ముస్లింల హక్కులకు భంగం కలగకుండా ఉండాలంటే ఎంఐఎం పార్టీ టికెట్లు ఇచ్చిన అభ్యర్థులను భారీ మెజారిటీతో దళిత, బిసి, ముస్లిం సమాజం గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్ శర్ఫుద్దీన్, ఆరిఫ్ అహ్మద్, నాయకులు అలిబాబా, అన్నేమల్ల సురేశ్, డివిజన్ పెద్దలు కమాలుద్దీన్ కాంట్రాక్టర్, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు నసీముద్దీన్, తహేవర్, రాశిద్, అబూ జర్, అస్లాం జైది, ముజఫ్ఫర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో.. కౌశిక్ జోరు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 18 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైదరాబాద్ జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో జోష్ నింపుతున్నారు. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసింది. ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత పోటీ చేస్తున్నారు.సునీత తరపున ప్రచార బాధ్యతలను కౌశిక్ రెడ్డి నిర్వహిస్తు న్నారు.కౌశిక్ రెడ్డి తనకు పార్టీ తరపున కేటాయించిన డివిజన్లో ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే అక్కడి నాయకులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ప్రత్యేకంగా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.బిఆర్ఎస్ తరపున ప్రచారం కోసం కౌశిక్‌రెడ్డికి కేటాయించిన వార్డులలో అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఆయన ఇంటింటికి వివరిస్తూ ప్రచారంలో తనదైన శిరీలు అందరిని ఆకట్టుకుంటు న్నారు.అలాగే బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను,హైదరాబాద్ అభివృద్ధిని ఆయన ఇంటింటికి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల ప్రచారానికి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీత గెలుపు ఖాయమైందని ఆమె భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.హుజురాబాద్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకుడు కూడా జూబ్లీహిల్స్‌లో ప్రచారంలో ఉన్నారు. మిగతా వారి ప్రచారానికి భిన్నంగా వినూత్నంగా ఆకట్టుకునే విధంగా కౌశిక్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు.ఈ ప్రచారంలో ఆయన ప్రత్యేక ఆకర్షణ అయ్యారు. యూత్లో ఆయన జోష్ నింపుతున్నారు. అక్కడి యూత్ కౌశిక్‌తో సెల్ఫీలు తీసుకుంటున్నారు.

## బీసీ బంద్‌కు
# సంపూర్ణ మద్దతు తెలిపిన కాంగ్రెస్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 18 :** బీసీలకు సామాజిక న్యాయం జరగాలని బిసి బంద్‌కు కాంగ్రెస్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.శనివారం మంథని పట్టణం ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు బీసీల రిజర్వేషన్ల నేపథ్యంలో ఉమ్మడి బీసి సంఘాలు ప్రకటించిన బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్ కలగాలని తెలిపారు.బీసీ సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ ప్రకటించిందని వారు వివరించారు. మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో బీసీ రిజర్వేషన్ సాధ్యమవుతుందని వారి వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలు శివ,విద్యుత్ నియంత్రణ మండలి కమిటీ సభ్యులు,న్యాయవాది శశిభూషణ్ కాచే,ఐఎన్టియుసి నాయకులు పెరవీణ లింగయ్య,బీసీ నాయకులు గోటికారి కిషన్ జి,మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కాంగ్రెస్ నాయకులు ఆకుల కిరణ్, నూకల బానయ్య,నాయకులు మంథని సత్యం,రాకేష్,మండల యువజన విభాగం అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్,పట్టణ యువజన అధ్యక్షుడు పెంటరి రాజేందర్,సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేళ్ళి కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.